ములకలపల్లి: బీఆర్ఎస్‌లో చేరిన వారితో ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు

దమ్మపేట: మోడల్ కాలనీలో ప్రచారం

అశ్వారావుపేట రూరల్: గాండ్లగూడెంలో ప్రచారం

'మెచ్చా'రు.. గెలిపిస్తారు..!

నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశారని ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావును ప్రజలు మెచ్చుకుంటున్నారా..?

బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధి జరిగిందని, సంక్షేమ ఫలాలు అందాయని ఓటర్లు సంతృప్తితో ఉన్నారా..?

బీఆర్ఎస్‌ను మళ్లీ గెలిపిస్తే.. నియోజకవర్గం ప్రగతి బాటన పరుగులు పెడుతుందని ప్రజలు నమ్ముతున్నారా..?

బీఆర్ఎస్ వైపే ఓటర్ల మొగ్గు..
ప్రచారంలో ఇదే కనిపిస్తున్నది..
ఉత్సాహంగా చెబుతున్న పార్టీ శ్రేణులు

అశ్వారావుపేట, నవంబర్ 21: ఈ మూడు ప్రశ్నలకు 'ఔను' అనే సమాధానం చెబుతున్నారు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు. ఇంటింటి ప్రచారం సాగిస్తున్న తమకు.. ప్రజల నుంచి వస్తున్న ఈ స్పందన సంతోషాన్ని, ఉత్సాహాన్ని ఇస్తున్నదని అంటున్నారు. భారీ మెజార్టీతో మెచ్చా నాగేశ్వరరావు గెలుపు ఖాయమని ధీమాగా చెబుతున్నారు. పట్టణంలో మంగళవారం ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామ్మూర్తి, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు సంకా ప్రసాద్, జడ్పీటీసీ మాజీ సభ్యుడు జేకేవీ రమణారావు, బీఆర్ఎస్ జిల్లా అధికార ప్రతినిధి యూఎస్ ప్రకాశ్‌రావు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మరింత అభివృద్ధి, మరింత సంక్షేమం కోసం కారు గుర్తుపై ఓటు వేయాలని కోరారు. ''కేసీఆర్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, అందించిన సంక్షేమ పథకాలు ప్రజలను బాగా ఆకట్టుకున్నాయి ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు పని తీరును మెచ్చారు. అందుకే, బీఆర్ఎస్‌ను గెలిపిస్తామని వారు అంటున్నారు. ఇంటింటి ప్రచారంలో మాకు కనిపిస్తున్న–వినిపిస్తున్న స్పందన ఇది'' అని వారు చెప్పారు. కార్యక్రమంలో నాయకులు సత్యవరపు సంపూర్ణ, శీమకుర్తి వెంకటేశ్వరరావు, కాసాని చంద్రమోహన్, తాడేపల్లి రవి, పమ్మిడి లక్ష్మణరావు, లింగిశెట్టి వెంకటేశ్వరరావు, లింగంకుంట కృష్ణ, సోమాని రమేష్, బాలి కిరణ్, త్రినాథ్, చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిక

దమ్మపేట, నవంబర్ 21: కాంగ్రెస్ పార్టీ నాయకులు కాకా జోగారావు, ఊకే రామచందర్‌రావు, బాబూరావు, ఊకే పెంటయ్య, గంగరాజు, ఊకే ఆనంద్, సోయం సత్యనారాయణ, ఊకే బుల్లిబాబు, పాయం సూర్యం, సోయం వీరాస్వామి, చాపా చలమారావు, వాడే వీరభద్రం తదితరులు సోయం వీరభద్రం ఆధ్వర్యంలో మంగళవారం మెచ్చా నాగేశ్వరరావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు.

ములకలపల్లి/దమ్మపేట, నవంబర్ 21: ములకలపల్లి జడ్పీటీసీ సభ్యురాలు సున్నం నాగమణి ఆధ్వర్యంలో వీకే రామవరం నుంచి ఊకే అశోక్, పద్దం కల్యాణ్, బాబూరావు, కొర్సా దుర్గారావు, పూసుగూడెం పంచాయతీ అల్లిగూడెం నుంచి సడియం ముత్తు, ఆర్ల పెంట నుంచి కాకా నాగమణి, మరో 200 మంది మంగళవారం ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు సమక్షంలో చేరారు. వీరికి ఆయన గులాబీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. పార్టీ ప్రజాప్రతినిధులు–నాయకులు పైడి వెంకటేశ్వరరావు, సోయం వీరభద్రం, వగ్గెల పూజ, బానోత్ పద్మావతి, దొడ్డా రమేష్, మోరంపూడి అప్పారావు, దారా మల్లికార్జునరావు, బండారు సత్యనారాయణ, తాటి పోతురాజు, పర్వతనేని రామకృష్ణ, నందమూరి సురేష్, సోయం చిన్నారి పాల్గొన్నారు.

మెచ్చా గెలుపు ఏకపక్షమే

అన్నపురెడ్డిపల్లి, నవంబర్ 21: మెచ్చా నాగేశ్వరరావు గెలుపు ఏకపక్షమేనని ఎంపీపీ సున్నం లలిత అన్నారు. మండలంలోని తొట్టిపంపులో సర్పంచ్ సున్నం చిరంజీవితో కలిసి ఆమె మంగళవారం ప్రచారం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను, బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలోని అంశాలను ప్రజలకు వివరించారు. కారు గుర్తుకు ఓటేయాలని కోరారు. ''మెచ్చా గెలుపు ఏకపక్షంగా ఉండబోతున్నది. భారీ మెజార్టీ ఇవ్వాలి'' అని ప్రజలతో అన్నారు. బీఆర్ఎస్ నాయకుడు సమ్ముల తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారం

దమ్మపేట, నవంబర్ 21: దమ్మపేట మోడల్ కాలనీలో ఉప సర్పంచ్ దారా యుగంధర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి బీఆర్ఎస్‌ను గెలిపించాలని కోరారు. బెక్కం వెంకటేశ్వరరావు, యార్లగడ్డ బాబు, ఉయ్యాల చిన్నవెంకటేశ్వరరావు, కొండూరు వీరయ్య, పండూరి వీరబాబు, గాజుబోయిన ఏసుబాబు, పానుగంటి చిట్టిబాబు, శ్రీరాముల సత్యనారాయణ పాల్గొన్నారు.

అశ్వారావుపేట రూరల్, నవంబర్ 21: మండలంలోని గాండ్లగూడెం, గుమ్మడవల్లి తదితర గ్రామాల్లో పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. భూక్యా ప్రసాదరావు, భూక్యా సక్రు, మాలోత్ చంద్రకళ, శ్రీరామ్మూర్తి, నవీన్, పటేల్ శ్రీను, అర్జున్ నాయక్, ఫిరోజ్, వంశీ, సురేష్, శెట్టిపల్లి రఘురాం, పుట్టా సత్యం, వెంకటేశ్వరావు, బాబా తదితరులు పాల్గొన్నారు.

దమ్మపేట: శ్రీరాంపురంలో ప్రచార రథంపై మెచ్చా

ప్రజలంతా బీఆర్ఎస్‌తోనే

అభ్యర్థి మెచ్చా నాగేశ్వరరావు

దమ్మపేట, నవంబర్ 21: నియోజకవర్గ ప్రజలంతా బీఆర్ఎస్‌తోనే ఉన్నారని, తనను భారీ మెజార్టీతో గెలిపించబోతున్నారని ఆ పార్టీ అభ్యర్థి మెచ్చా నాగేశ్వరరావు చెప్పారు. మండలంలోని మొండివర్రె కాలనీ, మొండివర్రె, శ్రీరాంపురం, సరోజనాపురం, నల్లివారిగూడెం, నాగుపల్లి, ఆసన్నగూడెం, మర్రిగూడెం, నాచారం, సీతారాంపురం, రాళ్లబంజర, గణేష్‌పాడు, గున్నేపల్లి, గుట్టగూడెం, ముష్టిబండ, వడ్లగూడెం, అల్లిపల్లి, రంగువారిగూడెం, మారప్పగూడెం, కొత్తూరు కాలనీ, అచ్యుతాపురం కాలనీ గ్రామాల్లో మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు, ములకలపల్లి జడ్పీటీసీ సభ్యురాలు సున్నం నాగమణి, నాయకులు వగ్గెల పూజ, సోయం వీరభద్రంతో కలిసి ఆయన మంగళవారం విస్తృత ప్రచారం నిర్వహించారు. ఆయనకు ప్రజలు, పార్టీ శ్రేణులు అడుగడుగునా ఘన స్వాగతం పలికారు. ప్రచార రథంపై నుంచి ఆయన మాట్లాడుతూ.. కేసీఆర్ సహకారంతో నియోజకవర్గాన్ని అన్నింటా అభివృద్ధి చేసుకున్నామని అన్నారు. గడప గడపకూ సంక్షేమ ఫలాలు అందాయని, అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారని, ప్రత్యేకించి వ్యవసాయానికి మంచి రోజులు రావడంతో రైతులు సుభిక్షంగా ఉన్నారని చెప్పారు. ఇదే పరిస్థితులు కొనసాగాలన్నా.. ఇంకా మెరుగుపడాలన్నా.. మరోమారు బీఆర్ఎస్‌ను ఆదరించాలని కోరారు. పార్టీ నియోజక ఇన్‌చార్జ్ ఉప్పల వెంకటరమణ, నాయకులు–ప్రజాప్రతినిధులు పైడి వెంకటేశ్వరరావు, రావు జోగేశ్వరరావు, తూతా నాగమణి, పర్వతనేని రామకృష్ణ, దొడ్డాకుల రాజేశ్వరరావు, దొడ్డా రమేష్, దారా మల్లికార్జునరావు, యార్లగడ్డ బాబు తదితరులు పాల్గొన్నారు.

అశ్వారావుపేట: ఓట్లు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

అన్నపురెడ్డిపల్లి: ప్రచారం చేస్తున్న ఎంపీపీ సున్నం లలిత

అశ్వారావుపేట రూరల్: ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

అయ్యప్ప భక్తుల అన్నసమారాధన

అశ్వారావుపేట టౌన్, నవంబర్ 21: పట్టణంలోన వెంకమ్మ చెరువు కట్టపై ఉన్న భక్తాంజనేయస్వామి ఆలయంలో అయ్యప్ప భక్తులు మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారికి ధూప దీప నైవేద్యాలను అర్చకులు కె.రఘునంశన శర్మ సమర్పించారు. అయ్యప్ప స్వాములు అన్నసమారాధనలో పాల్గొన్నారు. తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

మొదటి రోజు 110 ఓట్లు

అశ్వారావుపేట, నవంబర్ 21: ఇంటి వద్ద పోలింగ్ మంగళవారం ప్రారంభమైంది. నియోజకర్గ వ్యాప్తంగా 174 మంది దరఖాస్తు చేసుకున్నారు. వీరిలో మొదటి రోజున 110 ఓటు వేసినట్లు ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్ పి.రాంబాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఇది బుధవారం ముగుస్తుందని పేర్కొన్నారు.

సీఎం సభకు తరలిన బీఆర్ఎస్ శ్రేణులు

ఎర్రుపాలెం, నవంబర్21: మధిరలో మంగళవారం జరిగిన సీఎం కేసీఆర్ భారీ బహిరంగసభకు మండలం నుంచి ఏఎంసీ మాజీ చైర్మన్ చావా రామకృష్ణ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పంబి సాంబశివరావు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివెళ్లారు. మండలంలోని అన్ని గ్రామాల నుంచి ట్రాక్టర్లు, కార్లు, ఆటోలు, బైక్‌లలో సుమారు 12 వేల మంది తరలివెళ్లారు.

ధన్యవాదాలు : కేసీఆర్ ప్రజాశీర్వాద సభను విజయవంతం చేసిన బీఆర్ఎస్ శ్రేణులకు నాయకులు రామకృష్ణ, పంబి సాంబశివరావు కృతజ్ఞతలు తెలిపారు.

సీఎం సభ విజయవంతం

మధిర, నవంబర్21: అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా మంగళవారం నిర్వహించిన సీఎం కేసీఆర్ ప్రజాశీర్వాద సభ విజయవంతమైంది. ఈ సభకు బోనకల్లు, మధిర, ఎర్రుపాలెం, చింతకాని, ముదిగొండ మండలాల నుంచి వేలాదిగా ప్రజలే కాక ఆంధ్రా ప్రాంతం నుంచి సీఎం కేసీఆర్ ప్రసంగం వినేందుకు తరలివచ్చారు. ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా సభా నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. మహిళలకు, పురుషులకు గ్యాలరీలు, కుర్చీలను ఏర్పాటు చేశారు. ఈ సభలో గాయకురాలు మధుప్రియ, కళా బృందాల సభ్యులు గేయాలు ఆలపిస్తూ సభకు వచ్చిన వారిని పాటలతో అలరించారు. సీపీ విష్ణు ఎస్ వారియర్ ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేసి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా బందోబస్తు నిర్వహించారు. మధిర పట్టణం నలువైపులా గులాబీ జెండాలతో రోడ్లన్నీ నిండిపోయాయి. ప్రత్యేకంగా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వలంటీర్లను ఏర్పాటు చేసి ప్రజలకు మంచినీటిని సరఫరా చేశారు. బీఆర్ఎస్ అభ్యర్థి లింగాల కమల్‌రాజు తన యురాలు అభిజ్ఞ తన తండ్రికి ఓటు వేసి ఎన్నికల్లో గెలిపించాలని మాట్లాడటం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.